


ఎటిఎంగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపిఎస్ఆర్‌టిసి ఎటిఎంగా కె.మాధవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం వన్ డిపో మేనేజర్‌గా చేసిన మాధవ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఎటిఎంగా బాధ్యతలు నిర్వర్తించిన పి.మల్లికార్జున రాజు బదిలీపై శ్రీకాకుళం వన్ డిపోకి మేనేజర్‌గా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌టిసి అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌బికెల్లో అందని బ్యాంకింగ్ సేవలు

- లక్ష్యానికి దూరంగా పభుత్వ నిర్ణయం
- ఆర్‌బికెల సంఖ్య 335, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు 55
- రైతులకు తప్పని వ్యయప్రయాసలు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా రైతులకు అవసరమైన ఆర్థిక లావాదేవీల కోసం ఆర్‌బికెల్లో బ్యాంకింగ్ సేవలను అందుబాటులో ఉండాలనేది ఓ నిబంధన. అయితే రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు బ్యాంకింగ్ సేవలు అందని ద్రాక్షలా మారుతున్నాయి.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రైతులకు సేవలందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆర్‌బికెలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం కొనుగోలు నేపథ్యంలో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు (బిసి) అవసరం ఉంది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకుల కరస్పాండెంట్లు కనీసం రెండు గంటలు ఉండాలని ప్రణాళిక రూపొందించినా ఆచరణలో అమలుకు నోచుకోవటం లేదు. దీంతో రైతులకు నిరాశే మిగులుతోంది. వ్యవసాయ అనుబంధ రంగాల సేవలను రైతులకు గ్రామస్థాయిలో అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. వీటితోపాటు బ్యాంకింగ్ సేవలు కూడా అందించేందుకు ప్రణాళికలు రూపొందించింది. సాధారణంగా ఐదువేల జనాభా ఉన్న ప్రాంతాల్లో బ్యాంకుల శాఖలను ఏర్పాటు చేసి సేవలందిస్తుంటాయి. తక్కువగా జనాభా ఉన్నచోట ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి బిజినెస్ కరస్పాండెంట్లను నియమించుకుని సేవలందిస్తున్నాయి. వారు గ్రామాల్లో ఆర్‌బికెల్లో కనీసం రెండు గంటలపాటు ఉండేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రారంభంలో ప్రధాన బ్యాంకుల బిసిలు కొన్ని ఆర్‌బికెల్లో సేవలు ప్రారంభించారు. ఆ తరువాత వారి సేవలు దాదాపుగా దూరమయ్యాయి. జిల్లాలో 335 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 55 మంది బ్యాంక్ కరస్పాండెంట్లు సేవలందిస్తున్నారు. మరో 285 కేంద్రాల్లో బ్యాంకు కరస్పాండెంట్లు లేనట్లు అధికారులు చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అత్యధిక బ్యాంకుల్లో ఎక్కడా సేవలు కనిపించడం లేదు. ఆర్‌బికెలలో పలు రకాల సేవలందించాలని సూచించింది. రోజుకు రూ.20 వేల వరకు నగదు ఉపసంహరణతోపాటు జమ చేసే అవకాశ ఉంది. వేరే ఖాతాలకు బదిలీ చేయడం. ఇతర బ్యాంకు ఖాతాలకు మాత్రం రూ.10వేలు ఉపసంహరణ, బదిలీకు అవకాశం. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడంతోపాటు గతంలో తీసుకున్న రుణాలకు సంబంధించి నగదు స్వీకరణ చేయాల్సి ఉంటుది. లబ్ధిదారుల ఖాతాలకు సబంధించి నగదు వివరాల వెల్లడితోపాటు మినీ స్టేట్‌మెంటు అందజేయాలి. డిజిటల్, మొబైల్ లావాదేవీలు, నెట్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన తదితర కార్యకలాపాలకు ఆర్‌బికెలలో అవకాశం కల్పించారు. కానీ ఈ సేవలు పూర్తి స్థాయిలో అమలుకావడం లేదని రైతులు చెబుతున్నారు.. దీంతో గ్రామాల్లోని రైతులు 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకులకు వెళ్లేందుకు రైతులు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. అక్కడి సిబ్బంది సరిగా సహకరించకపోవడంతో వ్యవసాయ రుణాల కోసం ఇబ్బందులు పడుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ప్రస్తుతం పూర్తి స్థాయిలో లేరు. దీంతో జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాము. పిఆర్ విభాగానికి సూచించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రారభించిన నేపథ్యంలో బిసిల అవసరం ఉంది. త్వరితగతిన బ్యాంకింగ్ కరస్పాండెంట్ల నియామకం జరుగుతోంది. రైతులకు బ్యాంకింగ్ సేవలు అందుతాయి.

జగన్ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి


సభలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - తాళ్లపూడి

దేశంలో ఏ రాష్ట్రం లోని జరగని అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే జరిగిం దని మంత్రి అంబటి రాంబాబు అన్నా రు. మండలంలోని తాడిపూడి గ్రామంలో ప్రాధాన్యత భవ నాలను అంబటి రాంబాబు, మంత్రి తానేటి వనిత సంయుక్తం గా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నాడు నేడు కింద పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకునే స్కూల్స్‌ను అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదా ? అని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యం కోసం వెల్ నెస్ సెంటర్స్ నిర్మించామని, తల్లుల ఖాతాకు రూ.15 వేలు అమ్మఒడి పథకం ద్వారా ఆర్థిక చేయూత నివ్వడం అభివృద్ధి కాదా? అని నిలదీశారు. మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో సాధ్యం కానీ విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం జరుగుతుందన్నారు.కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్నో జలవనరుల ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, వాటి నిర్వహణ కోసం సిఎం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. పైడిపట్ల ఎత్తిపోతల పథకం కింద గూటాల పంపింగ్ స్కీం కింద వచ్చే ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఇక్కడి రైతాంగం కోరికను నెరవేర్చాలన్నారు.

వంచించిన వారిని ఎలా నమ్మేది

14 సంవత్సరాల పాటు అనేక సేవలు అందించామని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు స్కాములకు చిరునామాగా మారారని, ఆయనను నమ్మి మద్దతు పలుకుతున్న దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఏనాడు తన సామాజిక వర్గాన్ని పట్టించుకోలేదని అటువంటి నాయకులను ప్రజలు ఎలా నమ్మేది అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలను ప్రజలకు వివరించడంతోపాటు కాపుల కోసం పవన్ కళ్యాణ్ పట్టించుకోకపోవడం చంద్రబాబు కాపుల కోసం చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. నిజం గెలవాలి అంటూ నారా భువనేశ్వరి చేస్తున్న యాత్రపైనా ఆయన విమర్శనాస్త్రాలను సంధించారు. 'అమ్మ నిజం గెలవాలని కాదు..అబద్ధం గెలవాలని యాత్ర చేస్తే బాగుంటుంది. నిజం గెలవాలంటే మీ ఆయన జైలు నుంచి బయటకు రారు. అబద్ధం గెలవాలని చేస్తే మీ ఆయన బయటకు వస్తారు' అని ఎద్దేవా చేశారు. సర్పంచ్ నామ గోపాలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కె. విజయ కుమారి, సిడిపిఒ డి.మమ్మి, వ్యవసాయ శాఖ జెడి.మాధవరావు, ఆర్‌డిఒ ఎస్. మల్లిబాబు, జడ్‌పి వైస్ ఛైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎఎంసి ఛైర్మన్ వల్లభసెట్టి శ్రీను, తాళ్లపూడి ఎంపిపి జొన్నకుటి పోసిరాజు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, వైసిపి నాయకులు గూడ విజయరాజు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు సూచించారు. నగరంలోని గోకవరం బస్టాండు వద్ద గల నన్నయ సంచార్ భవనంలో బుధవారం బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ కస్టమర్ డిలైట్ సెంటర్ ద్వారా అందించే పలు సేవలను వినియోగించుకుని సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. 2 జి, 3 జి సింకార్డులు ఉన్నవారు 4 జికి అప్‌గ్రేడ్ కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 6 నెలలకు కేవలం రూ.999లకే ఫైబరేనెట్ ప్లాన్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత వినియోగదారులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎంలు రాజశేఖర్ బాబు, సత్యనారాయణ, ఎజిఎం బమ్మిడి శ్రీనివాస్, డిఇలు శారదాదేవి, ప్రభాకరరావు, బిఎస్ఎన్ఎల్ పిఆర్ఒ వాసు పాల్గొన్నారు.

పలుచోట్ల గడప గడపకు మన ప్రభుత్వం


శిబిరానికి హాజరైన వారితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీనివాస నాయుడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, గోకవరం

ఉండ్రాజవరం మండలంలోని వడ్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నరేళ్ల కాలంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేజశ్రీ, ఉండ్రాజవరం మండల జెసిఎస్ ఇన్‌ఛార్జ్ కఠారి సిద్ధార్థ రాజు, జడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య, పార్టీ నాయకులు బూరుగ సత్యనారాయణ, కడలి శ్రీనివాస్, బయ్య సత్తిపండు, స్కూల్ ఛైర్మన్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం పంచాయితీలోని పెంటపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నాను అని సిఎం జగన్మోహన్ రెడ్డి ముందుకు వస్తున్నారని అన్నారు. అటువంటి నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను దృష్టిని మరల్చేందుకు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ కె.పద్మజ్యోతి, వైసిపి నాయకులు జనపరెడ్డి సుబ్బారావు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, పాటి రాంబాబు, కర్రి శివరామకృష్ణ, నక్క పాండురంగ పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న తెలుగు రైతు నాయకులు

సాగునీరు అందించాలి

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని వరి పంట పొలాలకు సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని టిడిపి రైతు విభాగం అధ్యక్షులు చంతల రామకృష్ణ కోరారు. ఈ మేరకు తహశీల్దార్ శ్రీని వాస్‌కు ఆయన బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరంపాలెం ప్రాజెక్టు నుంచి నీరు అందక కామరాజుపేట, కొత్తపల్లి, రంప ఎర్రంపాలెం, పెంటపల్లి, వెదురుపాక, తిరుమలాయపాలెం గ్రామాల్లో పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయని, ఈ సమయంలో నీరు అందకపోతే అన్నదాతలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. సూరంపాలెం ప్రాజెక్టు కాలువలో జమ్మూ, గుర్రపుడెక్క పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని విడుదల చేసినా చివారు పంటలకు నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన కాలువలో పూడికను తీయకపోవడం వల్లే నేడు ఈ దుస్థితి వచ్చిందన్నారు. యుద్ధప్రాతిపాదికిన సూరంపాలెం కాలువను శుభ్రం చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వల్లభ రాయుడు, కొత్తపల్లి వెంకటరావు, అప్పలస్వామి తదితర రైతులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం కోసమే జెఎఎస్ శిబిరాలు


జెఎఎస్ శిబిరంలో సిబ్బందితో ఎంఎల్ఎ సూర్యనారాయణ రెడ్డి

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలోని పేదల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేసుందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో జెఎఎస్ శిబిరాలు బుధవారం జరిగాయి. **బిక్కవోలు** తొస్సిపూడి గ్రామంలో నిర్వహించిన జెఎఎస్ శిబిరాన్ని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీర వెంకట రామారెడ్డి, ఎంపిటిసి సభ్యులు తేతల సుమ, కన్వీనర్లు జగ్గిరెడ్డి, సుజాత, విస్సాకోటి సుబ్బారావు, మెంబర్లు పలివెల జాస్తి, మురళి, తదితరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని దమ్మెన్నులో జెఎఎస్ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ, ఎంపిటిసి రామకృష్ణ, జడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య, వైసిసి నాయకులు పాలాటి శరత్, సచివాలయం కన్వీనర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** మండలంలోని పిడింగొయ్యిలో జెఎఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొని మాట్లాడారు. .హిమోగ్లోబిన్, బిసి, మధుమేహం తదితర దీర్ఘకాల వ్యాధులను పరీక్షించి తగు వైద్యం, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేలంగి వీర వెంకట సత్యనారాయణ, సచివాలయం కన్వీనర్లు బొప్పన సుబ్బారావు. జాజుల శ్రీను, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **గోకవరం** మండలంలోని రంపాయర్రంపాలెం పంచాయతీ పరిధిలోని పెంటపల్లి గ్రామంలో జెఎఎస్ శిబిరంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని మాట్లాడారు. గర్భవతులు, గర్భిణులకు పౌష్టికాహారం కిట్లు అంద జేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ కె.పద్మజ్యోతి, వైసిపి నాయకులు జనపరెడ్డి సుబ్బారావు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, పాటి రాంబాబు, కర్రి శివరామకృష్ణ, నక్క పాండురంగ పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలోని కలవల్లపల్లి గ్రామంలో జెఎఎస్ శిబిరాన్ని ఎంపిడిఒ బి.రాంప్రసాద్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనురాధ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆశాలు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సీతానగరం** మండలంలోని బొబ్బిల్లంక గ్రామంలో జెఎఎస్ శిబిరాన్ని నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రాజు ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లిన రామచంద్రరావు, ఉప సర్పంచ్ వీరబాబు, వైసిపి నాయకులు మల్లిన వీరవెంకట చౌదరి, వైద్యులు పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న డిఇఒ అబ్రహం

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన పోస్టర్‌ను డిఇఒ ఎస్.అబ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.మల్లిఖార్జునరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి పరీక్ష నవంబర్ 10న, మండల, పట్టణ స్థాయి చెకుముకి పరీక్షలు నవంబర్ 30, జిల్లా స్థాయి పరీక్ష డిసెంబర్ 17న, రాష్ట్రస్థాయి పరీక్ష జనవరి 27, 28 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతాయని వివరించారు. చెకుముకి పరీక్షకు 8, 9, 10 తరగతి విద్యార్థులందరూ అర్హులని, ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందని తెలిపారు. చెకుముకి పరీక్షకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరై సైన్స్ పట్ల అభిరుచి పెంచుకోవడానికి కృషి చేయాలని, ఇందుకు ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఇందుకు సంబంధించిన వివరాల కోసం జనవిజ్ఞాన వేదిక కోశాధికారి ఎన్ .రవిబాబు సెల్ నెంబర్ 9949135822ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ నారాయణ, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ చైతన్య శేఖర్, తాతారావు, బివి.ఆనంద్, నిశ్చల్ తదితరులు పాల్గొన్నారు.

144, 30 సెక్షన్లు వైసిపికి వర్తించవా..?


త్రీటౌన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఆదిరెడ్డి, గన్ని, తదితరులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో గత 40 రోజులకు పైగా 144, 30 సెక్షన్లు అమలులో ఉన్నాయని ఊదరగొడు తున్న పోలీసులకు వైసిపి నాయకులు చేస్తున్న చట్ట ఉల్లంఘన పనులు కనిపించడం లేదా? టిడిపి నాయకులు ప్రశ్నించారు. స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్లో మంగళవారం సాయంత్రం వైసిపి నాయకులు చంద్రాసుర దహనం పేరిట చేపట్టిన కార్యక్రమంలో మాజీ సిఎం చంద్రబాబు బొమ్మను దహనం చేయడాన్ని టిడిపి నాయకులు తప్పుబట్టారు. ఎంపి మార్గాని భరత్ రామ్ సమక్షంలోనే ఈ కార్యక్రమం జరిగిందని, కావున ఆయనతో పాటు వైసిపి రాజమహేంద్రవరం అర్బన్ కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైసిపి నాయకులు అజ్జరపు వాసు, ఎన్‌వి శ్రీనివాస్, బర్రే కొండబాబు, మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, పీతా రామకష్ణలతోపాటు వారి వెంట ఉన్న సుమారు 50 మందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ త్రీ టౌన్ పోలీసులకు మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్, యర్రా వేణు గోపాల రాయుడు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి నేతలకు ఒక న్యాయం వైసిపికి మరో న్యాయం జరుగుతుందన్నారు. న్యాయం కోసం రోడ్డెక్కి నిరసన చేస్తే అరెస్టు చేస్తున్నారని, వైసిపి వారు రోడ్డెక్కి దిష్టిబొమ్మల దహనాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. భవాని మాల వేసుకుని చంద్రబాబు ఫ్లెక్సీని ఎంపీ భరత్ తగులబెట్టడం తగదన్నారు. చంద్రబాబు బొమ్మను దహనం చేసిన వారిపై కేసులు నమోదు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు వర్రే శ్రీనివాసరావు, రాచపల్లి ప్రసాద్, రెడ్డి మణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల ఆందోళన


పోస్టల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దసరా పండుగకు పోస్టల్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బోనస్ పట్ల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ అఖిల భారత తపాలా ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు రాజమహేంద్రవరం పోస్టల్ డివిజనల్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం తపాలా డివిజన్ గ్రూప్ సి యూనియన్ కార్యదర్శి బి. కొండబాబు మాట్లాడుతూ దసరా ముందు ఉద్యోగులకు చెల్లించ వలసిన బోనస్‌ను ఇంకా ప్రకటించక పోవటం దుర్మార్గమని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా బోనస్ చెల్లించకపోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. లక్ష్యాల పేరుతో అనునిత్యం ఉద్యోగులను ఒత్తిడికి గురిచేస్తున్న అధికారులు, తపాలా ఉద్యోగులకు చెల్లించ వలసిన బోనస్ విషయంలో స్పందించకపోవడం సరికాదన్నారు. బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు యుజి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నలుమూలల నుండి పెద్ద సంఖ్య ఉద్యోగులు పాల్గొన్నారు. రంపచోడవరం, రామచంద్రపురం తపాలా కార్యాలయాల వద్ద కూడా నిరసన కార్యక్రమాలు జరిగాయి.

ఆర్‌టిసి డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపిఎస్ఆర్‌టిసి డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి షర్మిల అశోక బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10 కిలో మీటర్ల విస్తీరణంలో 50 కెజిల వరకు మీరు బుక్ చేసుకున్న పార్సెల్స్ అతి తక్కువ ధరలతో, తక్కువ సమయంలో మీ ఇంటి వద్దకే చేర్చేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వినియోగదారులు బుక్ చేసుకున్న పార్సెల్స్‌ను 48 గంటల్లోపు సకాలంలో సురక్షితంగా డోర్ డెలివరీ చేస్తామన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ఆర్‌టిసి సంస్థను ఆదరించాలని కోరారు.

కార్టూ'నిజం'



బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల కోసం ఎదురు చూడ్డం మానేశారయ్యా.. ప్రస్తుతం అప్పుల కోసమే ఎదురు చూస్తున్నారు..!!

భాషా నైపుణ్యాలను తెలుసుకునేందుకే సర్వే


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ లజపతి రాయ్

ప్రజాశక్తి - కడియం

విద్యార్థుల్లో ఉన్న భాషా నైపుణ్యాలను తెలుసుకునేందుకు స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేను నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ వి.లజపతి రాయ్ అన్నారు. మండలంలోని 30 ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలల్లో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలోనూ 3, 6, 9 తరగతి విద్యార్థులకు ఈ సర్వే నిర్వహించాలని, ఈ సర్వే ద్వారా విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు ఏ విధంగా ఉన్నాయో అంచనా వేసి, తద్వారా విద్యార్థులకు ఏఏ అంశాలలో శిక్షణ ఇవ్వాలో ప్రభుత్వం అంచనా వేస్తుందన్నారు. ఈ పరీక్షా విధానం నవంబర్ మూడో తేదీన రాష్ట్రంలోని ఎన్నిక కాబడిన పాఠశాలల్లో నిర్వహిస్తారని తెలిపారు.అందుకు అవసరమైన రీతిలో విద్యార్థులను సన్నద్ధం చేయాలని హెచ్ఎంలకు ఆయన సూచించారు. మండల విద్యాశాఖ అధికారి-2 వై.నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఈ పరీక్షా విధానం గురించి కూలంకషంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎంఐఎస్ ప్లానింగ్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ , ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేత జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని గంగంపాలెం గ్రామంలో గోకవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సాలాపు నలమహారాజు ఆధ్వర్యంలో 25 మంది గిరిజన యువకులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పాల్గొని వారికి టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టులు, నిర్బంధనలు చూసి పార్టీ కోసం మేము కష్టపడి పని చేస్తామంటూ వైసిపిని వీడి టిడిపిలో చేరిన గిరిజన యువకులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. ఈ గ్రామంలో గిరిజనులకు ఎస్‌టి సర్టిఫికెట్లు జారీ చేయడం లేదని, ఫలితంగా గిరిజన యువకులు ఉద్యోగాలు కాని, ఇతర సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఎస్‌టి సర్టిఫికెట్లు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, ఎం.భద్రం, మంగరౌతు రామకృష్ణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భార్య గొంతు కోసిన భర్త

ప్రజాశక్తి - ఆత్రేయపురం

భార్య నిద్రిస్తున్న సమయంలో ఆమెని మేల్కొల్పి వాగ్వాదం పెట్టుకుని చాకుతో గొంతు కోసి పరారైన భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. బొబ్బర్లంకకు చెందిన బత్తుల ప్రేమజ్యోతి(25)కి ఉండి మండలం ఆరేడు గ్రామానికి చెందిన బత్తుల గంటయ్యతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. గంటయ్య డ్రైవర్ పనిచేస్తూ కుటుంబానికి పోషించుకుంటున్నాడు. నాలుగు నెలల క్రితం నుంచి భార్యను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలు పెట్టాడు. ఆ బాధలు భరించలేక ప్రేమ జ్యోతి బొబ్బర్లంకలో పుట్టింటిలో ఉంటుంది. పెద్దల్లో సమక్షంలో ఈ విషయంపై పలుమార్లు తగువు పెట్టినా పరిష్కారం కాలేదు. వారం రోజుల క్రితం గంటయ్య బొబ్బర్లంక వచ్చి భార్య ప్రేమ జ్యోతితో సవ్యంగా ఉంటానని చెప్పి నమ్మించాడు. అప్పటి నుంచి భార్యతో కలిసి బొబ్బర్లంకలోనే ఉంటున్నాడు ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున రెండు గంటలకు భార్యతో వాగ్వాదం పెట్టుకున్నాడు. అనంతరం ఆమె గొంతును చాకుతో కోసి పరారయ్యాడు. ప్రేమ జ్యోతి మరిది కుసుమే నవీన్ వెంటనే ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరిది నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బివై.కిరణ్‌కుమార్ తెలిపారు. నిందితుని కోసం గాలిస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం ప్రత్తిపాడు రహదారిలో పులిమేరు వద్ద బుధవారం టిప్పర్, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పిఠాపురం మండలం కుమారపురం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బైక్‌పై వెళ్తున్నారు. పులిమేరు వద్ద రోడ్డు మలుపులో టిప్పర్, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గొల్లపల్లి సుకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని 108లో పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ వి.సురేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

గూడ్స్ వ్యాన్ యూనియన్ నాయకులపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

అమరావతి మినీ గూడ్స్ వ్యాన్ యూనియన్‌కు సంబంధించిన వాహనాలకు లోడ్ కాకుండా అడ్డుకుంటున్న దుర్గ మినీ గూడ్స్ వ్యాన్ యూనియన్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బుధవారం సర్పవరం పోలీస్ స్టేషన్‌లో అమరావతి మినీ గూడ్స్ యూనియన్ అధ్యక్షుడు ఎడిద నాగరాజు ఫిర్యాదు చేశారు. ఈనెల 16 నుంచి తమ యూనియన్ వాహనాలకు సరుకు లోడు కాకుండా దుర్గ మినీ గూడ్స్ వ్యాన్ యూనియన్ వారు అడ్డుకుంటున్నారన్నారు. దీంతో తమ ఉపాధికి ఇబ్బంది ఎదురవుతుందన్నారు. బుధవారం కూడా తమ యూనియన్‌కి చెందిన వ్యాన్‌లో ఆయిల్‌ను లోడ్ చేయగా దుర్గా మినీ గూడ్స్ వ్యాన్ యూనియన్ వారు దౌర్జన్యంగా అడ్డగించారన్నారు. దీంతో న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బైకు కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెదపూడి

మోటార్ బైక్‌పై వెళుతూ యువకుడు పంటకాలువలో పడి మృతి చెందినట్లు పెదపూడి ఎస్ఐ బి.రామకృష్ణ తెలిపారు. పెదపూడి గ్రామానికి చెందిన వెంజుమూరి శ్రీను కుమారుడు సాయిరామ్ (22) చేపల చెరువుల వద్ద గుమస్తాగా పని చేస్తున్నాడు. రోజూ మాదిరిగానే సాయిరామ్ మోటార్ బైక్‌పై ఈ నెల 24న ఉదయం 8 గంటలకు పనికి వెళ్లాడు. తిరిగి రాత్రికి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువుల ఇంటి వద్ద వెదకగా ఆచూకీ లభించలేదు. బుధవారం పెదపూడి గ్రామంలోని వేట్లపాలెం వెళ్లే సత్రం వంతెన వద్ద పంట కాలువలో సాయిరామ్ మతదేహాన్ని గుర్తించారు. 24వ తేదీ రాత్రి సాయిరామ్ బైకు చెట్టును ఢీకొట్టి పంట కాలువలో పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

పెదబ్రహ్మదేవంలో అన్నదానం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెదబ్రహ్మదేవంలోని శారదా రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపులో భాగంగా 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అధ్యక్షుడు తోటకూర గంగాధర్, కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, సభ్యుడు నువ్వుల వెంకటరాజు, టివివి.సత్యనారాయణ, నువ్వుల బాబ్జీ, సూర్య చంద్రరావు, తాడాల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకూ పాకిన బెట్టింగ్ మాఫియా

యువతే లక్ష్యంగా పందేలు



ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ మాఫియా ఇప్పుడు పల్లెలకూ విస్తరించింది. యువతే లక్ష్యంగా ఈ బెట్టింగ్ మాఫియా తన కార్యకలాపాలను సాగిస్తోంది. క్రికెట్ ప్రపంచ వరల్డ్ కప్ నేపథ్యంలో ప్రతి పల్లెలోనూ క్రికెట్ బెట్టింగ్ సాగుతోంది. చిన్నపాటి గ్రామంలోనూ రూ.లక్షల్లో బెట్టింగ్ సాగుతున్నట్టు సమాచారం. గతంలో పాకిస్తాన్, భారత్ మధ్య మ్యాచ్‌కు మాత్రమే బెట్టింగ్ ఉండేది. అది కూడా ఫలానా జట్టు నెగ్గుతుందని స్థానికంగా కొంత మంది పందేలు కాసుకునేవారు. ఇప్పుడు దేశాలతో సంబంధం లేకుండా బెట్టింగ్ జరుగుతోంది. ఈ బెట్టింగ్ అంతా ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు సాగుతున్నాయి. టాస్ నుంచి ప్రారంభమైన బెట్టింగ్ చివరి బంతి వరకూ సాగుతోంది. ఒక ఓవర్‌కు ఎన్నిపరుగులు, ఎన్ని వికెట్లు అనే రీతిలో బెట్టింగ్ సాగుతోంది. ఇలా ఒక్క మ్యాచ్‌కే 20 నుంచి 30 రకాల్లో బెట్టింగ్ సాగుతోంది. బెట్టింగ్ నిర్వాహకులు స్మార్ట్‌ఫోన్లలోనే ఈ తతంగాన్ని నడిపిస్తున్నారు. బెట్టింగ్ అనంతరం డబ్బుల లావాదేవీలు ఫోన్‌పే, గూగుల్‌పే ఇతర ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా నిర్వహిస్తున్నారు. రూ.1000 నుంచి ప్రారంభమైన బెట్టింగ్ రూ.కోట్ల వరకూ వేసుకునే వెసులుబాటు ఉంది. కొంత మంది వెసులుబాటులో ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను సైతం వినియోగిస్తున్నారు. ఇందులో బంతి బంతికీ బెట్టింగ్ కట్టే అవకాశం ఉంది. దీని కోసం బెట్టింగ్ ఆడేవారు కొంత మొత్తాన్ని ముందుగానే జమచేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం ఖాళీ అయ్యాకనే మళ్లీ మరికొంత మొత్తాన్ని వేయాల్సి ఉంటుంది.

యువత పెడదారి

సరదాగా చేసుకున్న బెట్టింగ్ అలవాటు ఇది చివరకు వ్యసనంగా మారుతోంది. కొంత మంది యువత బెట్టింగ్‌ల కోసం అప్పులు చేస్తుండగా మరికొంత మంది చోరీల బాటపట్టి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈజీగా మనీ సంపాదించొచ్చనే ఆలోచనతో బెట్టింగ్ ఊబిలో కూరుకుపోతున్నారు. చివరకు కొంత మంది అప్పులు ఊబిలో కూరుకుపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎక్కువగా విద్యార్థులే ఈ వ్యసనానికి గురవుతున్నారు. ఇంట్లో తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీతో ప్రారంభించి చివరకు ఇళ్లల్లోనే చోరీలకు పాల్పడుతున్న ఘటనలు కోకొల్లలు. పోలీసులు అడపాదడపా దాడులు జరిపి చేతులు దులిపేసుకోవడం తప్ప పూర్తిస్థాయిలో బెట్టింగ్‌ను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఐజి, ఎస్‌పి తదితరులు

సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజానగరంలో గురువారం సిఎం జగన్ పర్యటించనున్న దృష్ట్యా ఏర్పాట్లను ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్‌కుమార్, ఎస్‌పి పి.జగదీష్ బుధవారం పరిశీలించారు. దివాన్ చెరువు డివిబి.రాజు లే-అవుట్‌లో జరిగే ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా సోదరుడు వైసిపి ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగ సమన్వయకర్త జక్కంపూడి గణేష్ పెళ్లి రిసెప్షన్‌కు సిఎం హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో బివిబి.రాజు లే-ఔట్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ప్రాంతాన్ని, రిసెప్షన్ ప్రాంతాన్ని, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట అడిషనల్ ఎస్‌పి (లా అండ్ ఆర్డర్) ఎం.రజని, అడిషనల్ ఎస్‌పి(అడ్మిన్) ఎస్ఆర్.రాజశేఖర్‌రాజు, అడిషనల్ ఎస్‌పి(క్రైమ్స్) జి.వెంకటేశ్వరరావ, డిఎస్‌పి డి.రామవర్మ ఉన్నారు.

ధర్నా జయప్రదానికి ఎపిటిఎఫ్ పిలుపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న విజయవాడలో ఎపిటిఎఫ్-1938 తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా శాఖ పిలుపునిచ్చింది. రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ కూడలిలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ ధర్నాను జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి కెవివి.సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.ఉదయబ్రహ్మం, మాజీ రాష్ట్ర కార్యదర్శి వి.అప్పయ్యశాస్త్రి, జిల్లా అధ్యక్షులు పింగళి శ్రీనివాస్, మండల అధ్యక్షులు డేవిడ్ లివింగ్‌స్టన్, మండల ప్రధాన కార్యదర్శి ఎన్.గౌరీశంకర్, జి.శ్రీనివాస్, జి.తాతారావు, ముంగండి పద్మజ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదించాలి

ప్రజాశక్తి-ఆలమూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఎస్‌సి వర్గీకరణపై ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకోవాలని, ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును అమోదించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము నారాయుడు డిమాండ్ చేశారు. ఎస్‌సి వర్గీకరణ బిల్లు ఆమోదాన్ని కోరుతూ మంద కృష్ణ చేపట్టిన విశ్వరూప పాదయాత్రకు సంఘీభావంగా నారాయుడు బుధవారం మండలంలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్, టిడిపి అమలాపురం వాణిజ్య సెల్ అధికార ప్రతినిధి సలాది నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెరవలి

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పిలుపునిచ్చారు. మండలం ఉసులుమర్రులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారనానరు. అందరూ వినియోగించుకుని సంబంధిత వైద్యులతో వైద్యం చేయించుకోవాలన్నారు. ఊపిరితిత్తుల వైద్యులు మహేశ్వర్‌రెడ్డి, జనరల్ సర్జన్ పి.రవికుమార్, పిహెచ్‌సి వైద్యులు పి.తేజశ్రీ, ఎఎస్.కృష్ణవేణి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ ఎన్.రాజకుమారి సందర్శించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమల్లు నాగలక్ష్మి, ఎంపిపి కె.సీతారాంప్రసాద్, నాయకులు వీరమల్లు సత్యనారాయణ, రామడుగుల సూర్యనారాయణ, దవులూరి శ్రీనివాస్, ఎఎన్ఎంలు అక్కమ్మ, బి.జ్యోతికుమారి పాల్గొన్నారు.

'బాధ్యత' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- కడియం



కళావేదికను ప్రారంభిస్తున్న మిథున్‌రెడ్డి తదితర ప్రముఖులు

'బాధ్యత' సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబును అభినందించారు. కడియం జిల్లా పరిషత్ హై స్కూల్లో స్వీయ నిధులతో గిరజాల బాబు తన తండ్రి పేర ఏర్పాటు చేసిన శ్రీ గిరజాల కృష్ణారావు కళావేదికను వైసిపి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రి చెల్లుబోయిన వేణు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందననాగేశ్వర్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి తదితర ప్రముఖులు మాట్లాడారు. బాధ్యతా సేవాసంస్థ ద్వారా 15 ఏళ్లుగా 2,500 అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకొనడం గిరజాల బాబు సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా జానపద నృత్యం, లఘునాటిక పోటీల్లో ఇటీవల రాష్ట్ర స్థాయికి ఎంపికైన కడియం హై స్కూల్ విద్యార్థినులను సన్మానించారు. అలాగే బాధ్యతా సేవాసంస్థ 15వ వార్షికోత్సవ సందర్భంగా సంస్థ తరపున ప్రముఖ సినీ కళాకారుడు జిత్ మోహన్ మిత్రాకు సాంస్కృతిక వారధి పురస్కారం, ప్రముఖ నాటక కళాకారిణి కర్రి రత్నకుమారికి కళారత్న పురస్కారం, భారత షిప్ యార్డ్ మాజీ కమాండర్ ఆదిమూలం చినవెర్రియ్యకు సాహస సారధి పురస్కారాలను అందించారు. తొలుత మిథున్‌రెడ్డికి వేమగిరి జాతీయ రహదారి కూడలి వద్ద చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో పూలతో ఘనంగా స్వాగతం పలికారు. కడియం చేరుకున్న మిథున్‌రెడ్డి, పలువురు ప్రముఖులు రామదాసు పేపర్ మిల్లు సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన గోశాలలో రివర్ కెనాల్ వ్యూ ను ప్రారంభించారు. అలాగే జగనన్న 'బాలల ఆనంద వేదిక' ఆధునికీకరణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం 'ది ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ గిరజాల రామకృష్ణతులసి, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ గిరజాల వెంకటస్వామి నాయుడు, మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావు, ఎపి హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, పార్టీ నాయకులు యాదల స్టాలిన్, భీమిరెడ్డి నాగేంద్ర, పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, గిరజాల నాగేశ్వరరావు, గిరజాల బాబ్జి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

పి.మల్లవరం హైస్కూల్‌కు రూ.50 వేల విరాళం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పి.మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఉంగరాల రవీంద్ర (పెదబాబు) రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం పివి.శ్రీనివాసరావుకు రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందించారు. రూ. 50 వేల డిపాజిట్ ద్వారా వచ్చే వడ్డీతో పదో తరగతిలో మూడు, నాలుగు, ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారంగా అందజేయాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న అందజేయమని చెప్పారు. ఇదివరకే వనిమిసెట్టి నాగేశ్వరరావు కుమారుడు వనిమిశెట్టి శేషు రూ.లక్ష విరాళాన్ని హైస్కూల్ హెచ్ఎంకు అందజేశారు. ఆ విరాళంపై వచ్చే వడ్డీతో పదో తరగతిలో ఒకటి, రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేయమన్న సంగతి విదితమే. ఈ కార్యక్రమంలో పెదబాబు కుటుంబ సభ్యులు ఉంగరాల వెంకటేశ్వరరావు, ధూళిపూడి సుభ, బాబీ, మూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది బి.రాజరాజేశ్వరి, కుమార్, సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వెంకన్నకు రూ.2.36 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని అన్నవరప్పాడులో వెంకటేశ్వరస్వామికి హుండీ ద్వారా రూ.2,38,728 ఆదాయం సమకూరింది. 34 రోజులకు సంబంధించి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ తీపర్రు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణ పర్యవేక్షణ అధికారి ఎం.రామయ్య సమక్షంలో లెక్కించారు. ఇరాన్ కరెన్సీ నోట్లు 47, రూ.2వేలనోటు ఒకటి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం.రాధాకృష్ణ, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంబరంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెం భేతాళ స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన ఉత్సవంలో పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బేతాళ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో నాయకులు మాజీ ఎంపిపి కొండపల్లి కృష్ణమూర్తి, గుమ్మళ్ల రామకృష్ణ, గుణ్ణం సూర్యారావు, కొండపల్లి సూరన్న చౌదరి, ఆలయ కమిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడక స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ సూచించారు. స్థానిక మెయిన్ రోడ్డులో సామంతుల చిన్నారావు నూతనంగా ఏర్పాటు చేసిన డైరీ మిల్క్ ప్రొడక్ట్స్‌ను ఎంఎల్‌ఎ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా చిరు వ్యాపారులకు ప్రభుత్వం అనేక విధాల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుద్యోగులు ఉపాధిపై దృష్టి సారిస్తే ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, టి.రాంబాబు, ఎం.నాగేశ్వరరావు ఉన్నారు.

పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని తిరుమాలి గ్రామానికి చెందిన భూదాన భూమి లబ్ధిదారులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ నాయకుడు కొసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ తిరుమాలిలో సర్వేనెంబర్ 79లో 2.14 ఎకరాలు, సర్వే నెంబర్ 80లో 9.19 ఎకరాల భూమిని 1955లో భూస్వాములు భూదాన బోర్డుకు ఇచ్చారన్నారు. ఆ భూమిని భూమిలేని 44 మందికి పట్టాలు ఇచ్చారన్నారు. ఈ భూమిని రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.లక్ష్మి, టి.అజ్జమ్మ, రాజ్యాల సత్తిబాబు, పి.నల్లబాబు, ఎస్.అప్పలరాజు, బి.పార్వతి, బి.జయమ్మ, బి.చిట్టెమ్మ ఉన్నారు.

చాగల్లులో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామంలోని సచివాలయం-5 పరిధిలో బుధవారం హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ కోసం వృద్ధులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. సిఎం జగన్ పాలనలో సచివాలయ సిబ్బంది ద్వారా వాలంటీర్లు నేరుగా ఇంటికి వెళ్లి పింఛను, రేషన్ అందిస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు పోసిన శ్రీలక్ష్మి, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, మండల ఉపాధ్యక్షులు జుజ్జువరపు రామచంద్రరావు, నాయకులు గొంద్రోతు సురేంద్ర కుమార్, జుట్ట ఏడుకొండలు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ పాషా, వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 944/2021

Between:

నల్లమిల్లి వీర ప్రభాకరరెడ్డి ...వాది

మరియు

పబ్బినీడి శ్రీనివాసరావు ...ప్రతివాది

To, ప్రతివాది :

పబ్బినీడి శ్రీనివాసరావు, S/o. సూర్యనారాయణ, అటెండర్, మండల ప్రజా పరిషత్ ఆఫీస్, హుకుంపేట, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం J.C.J.C.J.

పై దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. వాది గారు మీపై ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా వేసినందున దానిపై మీకు ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టువారి ఎదుట **ది.వి. 04-12-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీరు గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ తెలియచేసుకొనవలసినదిగా కోరడమైనది. అట్లు కాని ఎడల పై దావా మీ వరోక్షమున తీర్మానింపబడునని తెలియగలరు.

జ్యోతుల ఆర్.వి.యస్.వి. సాగర్
అడ్వకేట్
కాకినాడ. ది.26-10-2023 కాకినాడ, సెల్: 9949228605

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

పెద్దాపురం, కాకినాడ జిల్లా,

O.S 5/2023 / I.A. 47/2023

Between:

1. Veluguri Satyanarayana, S/o.Venkata Ramana, H/o.late Suryakumari, Hindu, aged 59 years, Business, D.No.1-134, Peddipalem Village, Prathipadu Mandal, S.C.J. Peddapuram.
2. Veluguri Sai Kumar, S/o.Satyanarayana, Hindu, aged 22 years, Student, D.No. 1-134, Peddipalem Village, Prathipadu Mandal, S.C.J. Peddapuram.
3. Piratla Sirisha @ Veluguri Sirisha, D/o. Satyanarayana, C/o. Suresh, Hindu, aged 26 years, Housewife, D.No. 10-230, Visalakshi Nagar, Revenue Colony, Heritage Fresh Super Market, Visakhapatnam Urban, S.C.J. Peddapuram.
4. Kaki Anusha, @ Veluguri Anusha D/o.Satyanarayana, C/o.Kaki Satya Subbarao, Hindu, aged 27 years, D.No.2-147, Kothapalli, Gokavaram Mandal, S.C.J. Peddapuram. ...వాదులు/పిటీషనర్స్

AND

1. Dasari Paparao, S/o.Late Ganni Raju, Hindu, Agriculture, D.No. 122-3-382, Venugopalpuram, Katheru Panchayat, Sridevi Nagar, Rajamahendravaram Rural.
2. Dasari Venkateswara Rao, S/o.Late Ganni Raju, Hindu, D.No. 1-149, Cultivation, Peddipalem Village, Prathipadu Mandal.
3. Kakkirala Naga Veera Sesharatnam, W/o.Someswara Rao, Hindu, Housewife, D.No. 3-120, Ramalayam Street, Vemulapalem, Lampaka Lora, Prathipadu Mandal. ... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

పై నంబరు గల దావా మరియు ఇంటరిమ్ అప్లికేషన్లో మూడవ ప్రతివాది మరియు రెస్పాండెంట్ అయిన కక్కిరాల నాగ వీరశేషారత్నం భర్త: సోమేశ్వరరావు అను మీకు శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 06-11-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. గాన మీరు ఆరోజు ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మరియు ఇంటరిమ్ అప్లికేషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

తేది: 25-10-2023 పెద్దాపురం.
డి.వి.కె.ఎస్.ఎమ్.ప్రసాద్
ఎమ్.ఆర్. వి. వి. మణికంఠ
అడ్వకేట్స్, రాజమహేంద్రవరం.
9440890912, 9948822183.

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పిఠాపురం

D.O.P. No. 302/2022

Between:

గుండే లోవబాబు -పిటీషనరు

మరియు

గుండే శిరీష మరియొకరు -రెస్పాండెంట్స్

To:

R-2: షేక్ ఫయాజ్, S/o. Not known, వయస్సు 30 సం॥లు, R/o. D.No. 17-245, రంగప్ప చెరువు, గొల్లప్రోలు, గొల్లప్రోలు మండలం.

-2వ రెస్పాండెంట్

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 30-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

టి.పృధ్వీరాజ్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9618872222

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 240/2022

Between:

మేడిశెట్టి స్వామి, S/o. వెంకన్న, వయస్సు 28 సం॥లు, హిందూ, వ్యవసాయం, R/o. డో.నెం. 6-2-15/7/A, కుమ్మర్ల వీధి, రామచంద్రపురం టౌన్ మరియు మండలం, రామచంద్రపురం J.C.J.C. ...వాది

మరియు

1) వుండవల్లి విజయ లక్ష్మి, W/o. వెంకటరావు, వయస్సు 55 సం॥లు, హిందూ, గృహిణి, R/o. యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం, R.C.P.J.C.J.C., రామచంద్రపురం J.C.J.C.
2) వుండవల్లి స్వాతి మాధురి, W/o. (లేటు) శ్రీనివాస్, వయస్సు 35 సం॥లు, హిందూ, గృహిణి, R/o. డో.నెం. 14-9-7, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, ఆలమూరు J.C.J.C.
3) వుండవల్లి వెంకట కళ్యాణ్, S/o. (లేటు) శ్రీనివాస్, వయస్సు 9 సం॥లు, హిందూ, స్టూడెంట్, R/o. డో.నెం. 14-9-7, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, ఆలమూరు J.C.J.C.
4) వుండవల్లి వసుధా వీక్ష, D/o. (లేటు) శ్రీనివాస్, వయస్సు 3 సం॥లు, హిందూ, R/o. డో.నెం. 14-9-7, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, ఆలమూరు J.C.J.C.
మూడు మరియు నాలుగవ ప్రతివాదులు తరపున తల్లి మరియు నాచురల్ గార్డియన్ అయిన రెండవ ప్రతివాది వారికి ప్రతినిధి ...ప్రతివాదులు

పై నెంబరు దావా నందు ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది. 30-10-2023** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ, వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం ది.25-10-2023 రామచంద్రపురం సెల్: 98493 79828

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A. 410/2023 in O.S. 240/2022

Between:

మేడిశెట్టి స్వామి, S/o. వెంకన్న, వయస్సు 28 సం॥లు, హిందూ, వ్యవసాయం, R/o. డో.నెం. 6-2-15/7/A, కుమ్మర్ల వీధి, రామచంద్రపురం టౌన్ మరియు మండలం, రామచంద్రపురం J.C.J.C. ...పిటీషనర్ / వాది

మరియు

1) వుండవల్లి విజయ లక్ష్మి, W/o. వెంకటరావు, వయస్సు 55 సం॥లు, హిందూ, గృహిణి, R/o. యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం, R.C.P.J.C.J.C., రామచంద్రపురం J.C.J.C.
2) వుండవల్లి స్వాతి మాధురి, W/o. (లేటు) శ్రీనివాస్, వయస్సు 35 సం॥లు, హిందూ, గృహిణి, R/o. డో.నెం. 14-9-7, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, ఆలమూరు J.C.J.C.
3) వుండవల్లి వెంకట కళ్యాణ్, S/o. (లేటు) శ్రీనివాస్, వయస్సు 9 సం॥లు, హిందూ, స్టూడెంట్, R/o. డో.నెం. 14-9-7, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, ఆలమూరు J.C.J.C.
4) వుండవల్లి వసుధా వీక్ష, D/o. (లేటు) శ్రీనివాస్, వయస్సు 3 సం॥లు, హిందూ, R/o. డో.నెం. 14-9-7, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, ఆలమూరు J.C.J.C.
మూడు మరియు నాలుగవ రెస్పాండెంట్లు / ప్రతివాదులు తరపున తల్లి మరియు నాచురల్ గార్డియన్ అయిన రెండవ రెస్పాండెంట్ / ప్రతివాది వారికి ప్రతినిధి ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

పై నెంబరు పిటీషన్ నందు 2, 3 మరియు 4 రెస్పాండెంట్లు హాజరు నిమిత్తం **ది. 30-10-2023** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
పిటీషనర్ తరపు అడ్వకేట్
రామచంద్రపురం ది.25-10-2023 రామచంద్రపురం సెల్: 98493 79828

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA

O.S. No. 456 of 2023

Between :

CANARA BANK, Nagamallithota, Kakinada rep. by its Authorized Attorney ...Plaintiff

and

PRATHIGYA MAHILA SAKTI SANGAM, Rep. by its President **Kanagala Durga Bhavani and OTHERS** ...Defendants

To,

Prathigya Mahila Sakti Sangam rep. by its President, Secretary, Members

1) Kanagala Durga Bhavani, W/o. Vijaya Sekhar, Aged 33 Years, D.No. 3-17B-33/1, Rajaramarathna Nagar, Godarigunta, Sarpavaram.
2) Ravula Satyaveni, W/o. Srinivas, Aged 46 Years, D.No. 70-27-86, Ramanayyapeta, Kakinada.
3) Vasamsetti Dhanalakshmi, W/o. Satya Syama Venkateswara Rao, Aged 35 Years, D.No. 3-15/4A, Sudha Nagar, V.S. Lakshmi Women College, Vakalapudi, Kakinada.
4) Koduri Satyaveni, W/o. Suribabu, Aged 43 Years, D.No. 4-49/A, Koduri Vari Street, Vakalapudi, Near Zilla Parishad High School, Sarpavaram.
5) Pithani Krishna Kumari, W/o. Srinivas, Aged 37 Years, D.No. 4-98, Dugduru Pati, Kajuluru Mandal.
6) Bandi Lova, W/o. Yesubabu, Aged 26 Years, D.No. 4-37, Ramanayyapeta, Kakinada.
7) Bireddy Suneetha, W/o. Srinivasa Reddy, Aged 39 Years, D.No. 70-2-86/1, R.J.R. Nagar, Ramanayyapeta, Kakinada.
8) Kutan Anuradha, W/o. Venkateswara Rao, Age 27 Years, D.No. 47-2-3, Sarpavaram.
9) Kurmapu Sarada Devi, W/o. Prasad, Aged 34 Years, D.No. 10-269/4, Ramanayyapeta, Kakinada Rural Mandal.
10) Bireddy Aruna Kumari, W/o. Srinivasa Rao, Aged 36 Years, D.No. 7-2-86, Ramanayyapeta, Kakinada Rural Mandal.

In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **22-11-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L, Advocates
KAKINADA. Cell: 9866191397

ఆకట్టుకున్న సూక్ష్మ కళాఖండం

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళ ఖండాల శిల్పి తాళాబత్తుల సాయి చేతిలో మరో బంగారు సూక్ష్మ కళా ఖండం రూపుదిద్దుకుంది. స్వర్ణాభరణాల తయారీలో ప్రసిద్ధికెక్కిన సాయి చేతిలో రూపుదిద్దుకున్న సూక్ష్మ కళాఖండాల ద్వారా అయినా రాష్ట్ర, జాతీయ, 'అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా తాను బంగారు రాకింగ్ చైర్ సూక్ష్మ కళాఖండం రూపొందించానన్నారు. 0.900 మిల్లీగ్రాముల బరువు కలిగిన బంగారంతో 5 మిల్లీమీటర్లు ఎత్తు, 10 మిల్లీమీటర్లు వెడల్పుతో దీనిని రూపొందించానన్నారు. దీన్ని తయారు చేసేందుకు తనకు మూడు గంటలు సమయం పట్టిందన్నారు.

టిడిపి, జనసేన ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ

దేవరపల్లి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి, జనసేన ఆధ్వర్యంలో దేవరపల్లిలో బుధవారం కాగడాల ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్ల కూడలి నుంచి బస్టాండ్ సెంటర్ వరకు 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా ఈ శాంతి ర్యాలీ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు మాట్లాడారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి వార్వలేక అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వైసిపి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఈ ర్యాలీని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం నాయకులు దొడ్డిగర్ల సువర్ణరాజు, టిడిపి మండల అధ్యక్షులు ఆండ్రు అనిల్, టిడిపి నాయకులు గన్ని కృష్ణ పాల్గొన్నారు

పలువురికి ఎంఎల్‌ఎ వేగుళ్ల పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం మండలాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. మాచవరంలో పోలినాటి లక్ష్మి, అర్తమూరులో మాజీ ఉప సర్పంచ్ కర్రి కనకసుందరరెడ్డి కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ పరామర్శించారు. వారికి సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే అర్తమూరు గ్రామంలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న చిర్ల రామన్నకాపు, చిర్ల రామచంద్రారెడ్డి, చిర్ల ఆదిరెడ్డిలను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పడాల సుబ్బరెడ్డి, కర్రి సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

కలశాలతో మహిళల ఊరేగింపు

ప్రజాశక్తి-గండేపల్లి



మండల కేంద్రమైన గండేపల్లిలో మరిడమ్మ గుడి వీధిలో 13వ విజయదశమిని పురస్కరించుకుని, దేవీ నవరాత్రులు, ఎరకారెడ్డి వెంకట్ రెడ్డి సుజాత దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, గోలి బాబూరావు ఇంటి సమీపంలో నిర్వహించిన దేవీ నవరాత్రులు, ఆదివారం నుండి బుధవారం వరకు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాంబాబు, మాసిన సుబ్బారావు, ఇప్పర్ల సురేష్, గడ్డం సురేంద్ర, వీరమల్ల మోహన్ రంగ, పసలపూడి వెంకటరావు, వీరమల్ల సూరిబాబు పాల్గొన్నారు.